Vol. I

Book — 4

20 th September, 1984
(Thursday)
29 Bhadra, 1906, S.E.

# THE ANDHRA PRADESH
# Legislative Assembly Debates

## OFFICIAL REPORT

### CONTENTS


| | | Pages |
|---|---|---|
| 1. | Election of Speaker | 11 |
| 2. | Condolence Motion<br>Re: Demise of Sri E. Vasudeva Rao, Member of the Andhra Pradesh Legislative Assembly | 18 |
| 3. | Motion of Confidence<br>Re: Confidence in the Council of Ministers headed by Sri N. T. Rama Rao | 19 |



Printed by the Director of Printing, Government of Andhra Pradesh
At Janatha Printers, ONGOLE.

# THE
# ANDHRA PRADESH LAGISLATIVE ASSEMBLY
## PRINCIPAL OFFICERS

| | | |
|---|---|---|
| Pro-tem Speaker : | ...... | Sri M. Baga Reddy |
| Panel of Chairman | ...... | 1. Sri D. Narayana Swamy<br>2. Sri E. Vasudeva Rao<br>3 Sri M. M. J. Thomas Chowdary<br>4. kumari K. Prasuna<br>5. Sri Mandali VenKata Krishna Rao<br>6. Sri P. Ramachandra Reddy |
| Secretary | ...... | Sri E. Sadasiva Reddy |
| Deputy Secretaries | ...... | Sri C. VenKatesan<br>Sri N. Pattabhi Rama Rao |
| Assistant Secretaries | ...... | 1. Sri P. Satyanarayana Sastry<br>2. Sri P . V . K . LN. V . Raghava sarma<br>3. Sri K.V.N . Appa Rao<br>4. Sri V. V. Subrahmanyam<br>5. Sri V V. Bhaskara Rao<br>6. Sri S. Suryanarayana Murthy |
| Chief Reporter | ...... | Smt. M. V. S. Jayalakshmi |

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES
# OFFICIAL REPORT

---

Fourth Day of the Sixth Session of the

Andhra Pradesh Legislative Assembly.

---

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY,

Thursday, the 20th September, 1984.

The House met at Half past Eight of the Clock

(PROTEM SPEAKER SRI P. MAHENDRANATH IN THE CHAIR)

## ELECTION OF SPEAKER

SRI N BHASKARA RAO :— There is a point of order, Sir

(Interruptions)

PROTEM SPEAKER :— I now proceed to the first item on Agenda viz., Election of Speaker.

SRI N. BHASKARA RAO :— Speaker, Sir There is a point of order.

(Thumping of desks)

PRO-TEM SPEAKER :— Under rule 7 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, I have to first read out to the Assembly the names of the Members who have been duly nominated for the office of the Speaker together with those of their proposers. They are :

| Sl. No | Member Nominated | Proposer |
|---|---|---|
| 1. | Sri Champati Vijayarama Raju | Sri Thangi Satyanarayana |
| 2. | Sri Champati Vijayarama Raju | Sri Sangam Reddy Satyanarayana |
| 3. | Sri Champati Vijayarama Raju | Sri S. V. Subba Reddy |
| 4. | Sri Nissankarao Venkataratnam | Sri Nallapareddi Srinivasul Reddi |
| 5 | Sri Nissankarao Venkataratnam | Sr M. Venkaiah Naidu |
| 6. | Sri Nissankerrao Venkataratnam | Sri Mohd. Rajab Ali |
| 7. | Sri Nissankerrao Venkaterstnam | Sri N. Raghava Reddi |

Under rule 7(5) of the Assembly rules, any Member so nominated may withdraw his candidature before the ballot commences.

As more than one Member has been duly nominated, the Assembly will now proceed under sub-rule (5) of rule 7 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly to elect the Speaker by ballot. I have raquested the Secretary to call the Members according to the order in which their names appear in the alphabetical list and as each Member approaches his/her seat, he/she will be handed over a ballot paper After getting his/her ballot paper each Member is requested to go into the officers' box, record his/her vote by a cross mark against the name of the candidate of his/her choice and after doing so, deposit his/her ballot paper in the ballot box kept on the Secretary's table

Before I call upon the Secretary to call out the names of the Hon Member to avoid suspicion that canvassing is going on in the House, Hon. Members are requested to remain in their place, go to the Secretary's seat as they are called, mark their votes within the officers' box, put the ballot paper in the ballot box kept on the Secretary's table and then return to their seats They are requested to avoid talking either before or after voting so that the secrecy of the ballot box may be maintained

Now, I call upon the Secretary to call out the names of the on. Members.

At this stage the Secretary began calling the names of the on. Members in the alphabetical order.

(The voting was in progress)

xxx Expenged xxx

(At this stage Sri K. Bhaskar Rao was seen waving the ballot aper complaining that secrecy was not maintained. He refused to ıand over the ballot paper and was keeping the ballot paper in his ıocket)

SRI K. BHASKAR RAO :— Is it a secret voting ? People ıave observed clearly what I have marked. How is it a secret voting ? How can you ask me to put in the box ? I will not give he ballot paper since it has been seen by others I am taking away he ballot paper.

(Renewed Interruptions)

(While voting was in progress several Members of Sri N. Bhaskar Rao group started shouting 'We want secret ballet'. 'There is no secrecy'.)

(At this stage the Protem Speaker was seen giving instructions to the Chief Marshal. when the Marshals were in action, they raised the slogans 'Marshal raj, down, down'.)

(Interruptions and chaos)

PROTEM SPEAKER :— Remove them from the Hall.

(Interruptions)

SRI A. MADAN MOHAN :— xxx xxx xxx

PROTEM SPEAKER :— Kindly take your seats.

(Interruptions)

PROTEM SPEAKEE :— I wish to know whether there are any Members who have not voted so far. (Pause) As voting is over counting of the ballot papers will now commence. The Secretary, the Deputy Secretary and the Asst. Secretary will count the votes in the chamber itself. I nominate Sri Nallapareddy Srinivasul Reddy as the Teller After counting is over I shall announce the result.

(The Secretary and other officers of the Legislature completed the counting of ballot papers)

PROTEM SPEAKER :— As the first item in the agenda is the election of the Speaker, whatever is spoken - other than the matter connected with the Election of Speaker shall not form part of the records

As the voting is over, I shall now announce the result. As many as 183 Members have taken part in the Voting. 178 votes are valid, 4 were invalid One vote was taken away. I shall announce the figures of voting. Following are the figuers supplied to me by the Teller :

| | |
|---|---|
| Sri Ch. Vijay rama Raju | 9 votes |
| Sri Nissankararao Venkataratnam | 169 votes |

I now declare that Sri Nissankararao Venkataratnam has been duly elected as the Speaker of this Assembly.

(Cheers)

The Chief Minister with the Leaders of other political parties conducted the Hon. Speaker to the dias. Then the Protem Speaker received the Hon. Speaker and shook hands with him.

The Hon. Speaker then occupied the Chair and conducted the rest of the business.

మిస్టర్ స్పీకర్ :— అందరికి నమస్కారము.

శ్రీ ఎన్. టి. రామారావు :— అధ్యక్షా, సోదర శాసన సభ్యులారా, ఈనాడు ప్రజాస్వామ్య విధాన పూర్వకంగా స్పీకరుగా ఎన్నిక అయినటువంటి గౌరవనీయులు శ్రీ నిశ్శంకరరావు వెంకటరత్నంగారి యొక్క సేవల గురించి నేను ప్రత్యేకంగా ప్రశంసించవలసిన అవసరం లేదు. వారు అందరికి తెలిసిన వ్యక్తి. అనుభవజ్ఞులయినటువంటి న్యాయవాదిగా గుంటూరులో వారి వృత్తిలో పేరు ప్రతిష్టలు, గౌరవాన్ని సంపాదించడమే కాకుండా పేద ప్రజానీకానికి ఎంతో వుదారంగా న్యాయం చేకూర్చడానికి పాటుపడ్డారు. వారు ఎంతో కృషి చేశారు. దాని పర్యవసానమే తెలుగు దేశము పార్టీ అభ్యర్థిగా వారిని మేము ఎన్నిక చేసి నప్పుడు గుంటూరు ప్రజలు ఎంతో మంది హర్షించారు. వారి ఆమోద గుర్తుగా వారిని ఎన్నిక చేశారు వారి ప్రతినిధిగా. అప్పటి నుండి యిప్పటి వరకు కూడా శాసనసభలో వ్యవహరిస్తూ వారు చేపట్టిన అన్ని పదవుల్లో కూడా వారు ఎంతో ఉదారముగా ఉదాత్తమైనటువంటి స్థాయిలో ఆయా పదవులకు గౌరవాన్ని తెచ్చిపెట్టారు. ఈనాడు వారిని యీ విధంగా గౌరవించడమంటే, కేవలము మనలను మనమే గౌరవించుకోవడం లాంటిది అని మీ అందరికి మనవి చేస్తూ వారు యిదివరలో చేపట్టినటువంటి వ్యవస్థలకు యే విధంగా గౌరవాన్ని న్యాయాన్ని చేకూర్చారో అదే విధంగా యీనాడు బాధ్యతాయుతమయినటువంటి యీ స్పీకరు పదివికికూడా వారు ఎంతో వుదాత్తమైనటువంటి గౌరవ స్థాయిని కల్పిస్తారని ఎంతో మహోన్నతమయినటువంటి పవిత్రమైనటువంటి ఈ శాసనసభ కూడ వారి సేవతో ఉదాత్తమయినటువంటి అభ్యుదయాన్ని గౌరవాన్ని సమకూరుస్తారని నా ప్రగాఢ విశ్వాసాన్ని వ్యక్తపరుస్తూ యీ రోజు నాపట్ల మీ అందరికీ కలిగినటువంటి గౌరవాన్ని వారిపట్ల వ్యక్తం చేస్తున్నాను. వారు చేపట్టినటువంటి ఈ పదవీ నిర్వహణ ఎంతో బాధ్యతాయుతమైనటువంటిది. దానికి సరైన న్యాయం చేకూరుస్తారని ధర్మం కల్పిస్తారని నాకు పరిపూర్ణమయినటువంటి విశ్వాసం వుంది. వారికి భగవంతుడు ఆయురారోగ్య ఐశ్వర్యాలను యిచ్చి వారి పదవీ నిర్వహణలో ధర్మ విధానం అనుసరించే తీరును వారికి ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాను. వారు ఎన్నో కష్టాలు పడ్డారు. ఈ మధ్యన వారు పుత్రశోకం అనుభవించారు. ఈ సందర్భంలో వారి కుటుంబానికి ఆ దురదృష్టకరమైనటువంటి పరిణామంపట్ల వారికి జరిగిన బాధపట్ల కూడ నా సానుతాప సంతాపాన్ని తెలియజేస్తూ మరొకసారి వారిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను.

శ్రీ కె. నరసింహారెడ్డి (భువనగిరి) :— అధ్యక్షా, మీరు గౌరవ సభాపతిగా ఎన్నిక అయిన సందర్భంలో మా ఎన్. డి. పి. ఐ. పక్షాన అభినందిస్తున్నాను. గత రెండు సంవత్సరాల నుండి మీ సహచర్యం మాకు వుంది. మీరు శాసన సభలో అధికార పార్టీలో వుండినా అప్పుడప్పుడు ప్రతిపక్షాలనుండి మేము ఏవయినా సమంజస మయినటువంటి విషయాలు లేవనెత్తినప్పుడు మీరు ఎంతో విజ్ఞతతో వాటిని బలపరుస్తూ వుండేవారు. ఈ రోజు మనం చూస్తున్న పరిస్థితులలో, మీరు ఎన్నికయిన పరిస్థితులలో, ప్రజాస్వామ్యం ఏ పరిస్థితులలో పోతుందనే యీ క్లిష్టమయినటువంటి పరిస్థితులలో స్పీకరుగా ఎన్నుకోబడడం నిజంగా మీలాంటి వ్యక్తికి పరీక్షా సమయము. ఈ సమయములో మా పక్షాన ఎప్పటికప్పుడు సంపూర్ణ సహకారం వుంటుందని మనవి చేస్తున్నాను. గత రెండు సంవత్సరాలనుండి వుంటున్న పరిస్థితిని గమనించవలసిన అవసరం వుంది. ఇంతకుముందు సంవత్సరాలలో ప్రతిపక్ష సభ్యులకు ఏమైనా అవకాశాలు దొరికేవి, ఈ మధ్యన అవకాశం దొరకకుండా పోతున్నది. అధికార పక్షములో వున్నవారు చేసే కార్యక్రమాల గురించి ప్రజల తరఫున ప్రతిపక్షాల వారు చెప్పవలసి వుంటుంది. అందుకని ఆ విధమైనటువంటి సహకారం మాకు లభించాలని కోరుతున్నాను. ఈ సందర్భములో ఒక విషయము మనవి చేయదలచుకున్నాను. మీ ఆధ్వర్యంలో అసెంబ్లీయే కాదు రెండు ఎం. యల్. ఏల హాస్టళ్లు వున్నవి. దురదృష్టం ఏమంటే ఎం. ఎల్. ఎ హాస్టళ్ళలో జరుగుతున్నటువంటి పరిణామాల వలన పోలీసులు రోజూ గేట్సు బంద్ చేసే పరిస్థితి వుంటున్నది. దానిని ఒకసారి పరిశీలించాలని మనవి చేస్తున్నాను. ఎందుకంటే గేట్స్‌ను ఉదయం పగలు బంద్ చేసే పరిస్థితి వుంటున్నది. గౌరవ సభ్యులు వుంటున్నచోట నలుగురు ఎవరో వచ్చి గోల చేస్తారంటే విచారించవలసిన పరిస్థితి. అలాంటిది యేదైనా వస్తే మొత్తం అందరు ఎదుర్కోవలసిన పరిస్థితి. ప్రజల సమస్యలను పరిష్కరించవలసిన వారము. అందుకని శాసన సభ్యుల గౌరవాన్ని కాపాడడమే గాకుండా వారి వసతి గృహాల గౌరవాన్ని కూడ పెంపొందించడానికి తప్పకుండా తమరు కృషిచేస్తారని ఆశిస్తూ, స్పీకరుగా ఎన్నిక అయిన మిమ్ములను మరొకసారి మా పక్షాన హృదయపూర్వక అభినందనలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ మహమ్మద్ రజాబ్ అలీ (సుజాతనగర్) :— అధ్యక్షా, మీరు నూతన స్పీకరుగా ఎన్నిక అయినందుకు మా పార్టీ తరపున మీకు శుభాకాంక్షలు తెలియజేస్తూ సభా కార్యక్రమాల పట్ల మీకున్న అనుభవం దృష్ట్యా మీ నేతృత్వములో ఒక చక్కని అసెంబ్లీగా యిది కొనసాగుతుందని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నక్రికల్) :— అధ్యక్షా, ఆంధ్రదేశములో ప్రజా స్వామ్యం పరిహసించబడుతున్న యీ దశలో తమరు స్పీకరుగా ఎన్నిక కావడం చాలా ముదావహము. ఇవాళ ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించవలసిన బాధ్యత మీపైన వుంది. శాసన సభను సక్రమంగా నడపడానికి మీరు తప్పని సరిగా కృషిచేస్తారని ఆశిస్తూ మా కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ యిండియా (మార్క్సిస్టు) పార్టీ తరపున మీకు శుభాకాంక్షలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి (కల్వకుర్తి) :— అధ్యక్షా, మీరు ఈ సభలోనే కాకుండా 1972–1978 కాలములో సభ్యుడిగా వున్నపుడు కూడా మీతో సహచరుడిగా వుండే సౌభాగ్యము నాకు కలిగింది. మీరు ఈ గౌరవానికి అర్హులు. మిమ్ములను హృదయ పూర్వకముగా అభినందిస్తు నా పూర్తి సహకారాన్ని అందిస్తానని హామీ యిస్తు సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు (ఉదయగిరి) :— అధ్యక్షా, తమరు ఈ వున్నత మయిన అధ్యక్ష స్థానానికి యివాళ శాసన సభలో ఎన్నికయిన సందర్భములో మా భారతీయ జనతాపార్టీ తరపున అభినందిస్తూ, ఈ సభయొక్క హుందాతనాన్ని, గౌర వాన్ని కాపాడడానికి మీకు అన్ని విధాల సహకారం వుంటుందని మనవి చేస్తున్నాను. ఇటీవల జరిగిన పరిణామాలద్వారా దెబ్బతిన్న శాసనసభ ప్రతిష్టను తిరిగి ఉన్నత స్థాయికి తీసుకువెళ్ళడానికి కృషిచేస్తారని ఆశిస్తూ మిమ్ములను మరల అభినందిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం. ఓంకార్ (నరసంపేట) :— అధ్యక్షా, ఈరోజున మీ ఎన్నికకు చాలా రాజకీయ, చారిత్రక ప్రాధాన్యత వుంది. ఆగస్టు 16 నాడు ప్రజాస్వామ్యము ఖూనీ చేయబడింది. సెప్టెంబరు 16 నాడు ప్రజాస్వామ్యమును నిలబెడుతూ తిరిగి ఎన్. టి. రామారావుగారిని ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి ఆహ్వానించిన సందర్భము తొలి విజయము. ఇప్పుడు హౌస్‌లో అత్యధిక మెజారిటీతో మీరు సభాధ్యక్షునిగా గెలవడం రెండవ విజయంగా భావించవలసి వుంటుంది. అత్యధిక మెజారిటీతో సభాధ్యక్షుడిగా ఎన్నికయినందుకు మా పార్టీ తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు తెల్పుతూ, సభను హుందాతనంగా నడిపిస్తారని ఆశిస్తూ, శ్రమజీవుల సమస్యలను చర్చించడానికి హెచ్చు సమయాన్ని కేటాయిస్తారని ఆశిస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. మహేంద్రనాథ్ (అచ్చంపేట) :— అధ్యక్షా, తమరు అడ్వొకేట్‌గా

చాలా కాలము గడపడమే గాకుండా శాసనసభ్యుడిగా కూడా ఎంతో అనుభవాన్ని గడించారు. శాసనసభయొక్క సాంప్రదాయాలను, ఆదర్శాలను నిలబెడుతూ, అవి ఉన్నత స్థాయి అందుకొనే విధంగా చేస్తారని ఆశిస్తున్నాను. జాతీయ స్థాయిలోనే మన శాసన సభ ఆదర్శవంతమైన సభగా వుండేటట్లు తీర్చి దిద్దుతారని ఆశిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

Sri P. Ramachandra Reddy (Sangareddy) — Sir, on behalf of my party I congratulate you and wish for happy recovery and I hope all the Members of Telugu Desam will extend their co-operation and the dignity lost will be regained

Smt Marjorie M. Godfrey :— Sir, I just want to thank you and we wish that our Assembly would be conducted in more peaceful and Parliamentary style and you will restore the peace and normalcy throughout the State. I also thank you for accepting this Speakership and look after the prestige of all of us.

మిస్టర్ స్పీకర్ :— తెలుగుదేశం నాయకులు శ్రీ ఎన్. టి. రామారావుగారు, మిత్రపక్షాల నాయకులు అందరూ నాపట్ల వెలిబుచ్చిన అభిప్రాయాలకు నా కృతజ్ఞతను తెలియజేస్తున్నాను. మీరంతా నామీద ఉంచిన నమ్మకానికి న్యాయం కలుగజేస్తాను. ప్రజలు మనలనుంచి చాలా విషయాలను ఎదురు చూస్తున్నారనుకొంటున్నాను. ఉన్నత ప్రమాణాలను నిలబెడతామని ప్రజలు మనలను సభ్యులుగా గెలిపించారు. వారి ఆశలు వమ్ముకాకుండా ఆ ఉన్నత ప్రమాణాలను నిలబెట్టడానికి మీ అందరి సహకారముతో కృషిచేస్తానని ఈ శుభసమయంలో మనవి చేస్తున్నాను. నామీద వుంచిన నమ్మకమును నిలబెట్టడానికి కృషిచేస్తాను. ఇక్కడున్న మిత్రులకు, ఇక్కడలేని మిత్రులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈనాడు ఒక మంచి స్నేహితుడైన శాసనసభ్యుడు శ్రీ వాసుదేవరావుగారి మృతిపట్ల విచారాన్ని ప్రకటించవలసి వచ్చినందుకు ఎంతో విచారిస్తున్నాను. శ్రీ వాసుదేవరావుగారు గుండెపోటు వచ్చి చనిపోయిన విషయం మీకందరకు తెలుసు. వారి మృతిపట్ల సంతాపసూచకముగా మనము ఒక తీర్మానమును పాస్ చేయవలసి వుంటుంది. సంతాప తీర్మానమును ప్రవేశ పెడుతున్నాను.

## CONDOLENCE MOTION

**Re - Demise of Sri E. Vasudeva Rao, Member of the Andhra Pradesh Aseembly.**

MR. SPEAKAR :— I move.

వాసుదేవరావుగారు 31 డిసెంబరు, 1931 న జన్మించారు. వాల్తేరులో విద్యాభ్యాసాన్ని పూర్తిచేసి న్యాయవాదవృత్తిని చేపట్టారు. 7 సంవత్సరాలు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పనిచేశారు. వారు క్రిమినల్ లాయర్. పేనల్ ఆఫ్ చైర్మన్‌గా వుండిరి. సభాకార్యక్రమాలను చాల హుందాగా నడిపేవారు. బహుముఖ ప్రజ్ఞాశాలి. నిరాడంబరుడు. విధి వారిని మనలనుంచి దూరము చేసింది. వారి ఆత్మకు భగవంతుడు శాంతిని చేకూర్చాలని ప్రార్థిస్తున్నాను. మనం 2 నిమిషాలు మౌనమును పాటిస్తూ లేచి నిలబడదాము.

The Question is :

"This House places on record its deep sense of sorrow at the demise of Sri E. Vasudeva Rao, Member of the Andhra Pradesh Legislative Assembly and Conveys its deep sense of sympathy to the Members of the bereaved family."

(pause)

The Motion was adopted Non Con. All members observing silence for two minutes.

MR. SPEAKER :— Now, we will go to the third item of the Agenda i. e., the Motion of Confidence by Sri N. T. Rama Rao.

## MOTION OF CONFIDENCE

re : Confidence in the Council of Ministers headed by Sri N. T. Rama Rao.

శ్రీ ఎన్. టి. రామారావు :— ఎన్. టి. రామారావు నాయకత్వానగల మంత్రి వర్గముపట్ల ఈ సభవారు తమ విశ్వాసాన్ని ప్రకటిస్తున్న తీర్మానమును నేను ప్రతిపాదిస్తున్నాను.

MR SPEAKER :— Motion moved.

The Question is :—

"శ్రీ ఎన్. టి. రామారావు నాయకత్వానగల మంత్రివర్గముపట్ల ఈ సభవారు తమ విశ్వాసాన్ని ప్రకటిస్తున్న తీర్మానమును పాస్ చేయవలసింది."

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :— ఓటింగ్ రికార్డెడ్‌గా వుంటుంది కాబట్టి డివిజన్ పెడితే బాగుంటుందని మనవిచేస్తున్నాను.

The House divided thus :—

| | | |
|---|---|---|
| Aye | .... | 161 |
| Noes | .... | nil |
| Neutrals | .... | nil |

The Motion was adopted.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :— అధ్యక్షా, ఓటు చేసినవారి సంఖ్య 171 వుండాలి అని అనుకుంటున్నాను. ఎక్కడో పొరపాటు జరిగి వుంటుంది. తిరిగి యింకొకసారి లెక్క పెట్టించాలని కోరుతున్నాను. సంఖ్య 161 కంటే యెక్కువ వుండాలి. పేర్లుకూడా నమోదుచేస్తే బాగుంటుందని నా అభిప్రాయము.

SRI S. JAIPAL REDDY : - Sir, we want the names to be recorded.

(At this stage Sri N. Bhaskara Rao's group and some Congress-I members along with M. I. M. members entered the House)

SRI N. BHASKARA RAO :— Sir, have you taken up the motion of confidence, Sir ?

MR SPEAKER :— It is over. It is already voted and the Ayes voted is 161.

SRI N BHASKARA RAO :— I am not mentioning that. I am not going into the election problem. In regard to the Confidence Motion certain matters are there. There are certain precedents and we have to discuss about the Confidence Motion. There are even precedents followed scrupulously by all persons. Even in regard to the Karunanidhi's Confidence Motion and recently in regard to Mysore also there have been precedents. In the entire country we have taken ...

MR. SPEAKER :— I am sorry, Sir. You are a bit late.

SRI N. BHASKARA RAO :— No. We are in time.

MR. SPEAKER :— The vote is taken.

SRI N. BHASKARA RAO :— So far as this is concerned, I request the Speaker to take up discussion and allow us to participate in the discussion.

MR. SPEAKER :— Voting is over and it is also announced as Ayes-161, Noes-Nil, Neutrals-Nil and the Motion was adopted.

(Interruptions)

With the permission of the House, I adjourn the House SINE DIE.

(Cries of shame, shame)

(The House then adjourned at 10.29 a. m. SINE DIE).

*